COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది: 18 జూలై, 2021.

ప్రచురణార్థం, ప్రసారార్థం :

**నిరుద్యోగులపై నిర్బంధం ఆపండి. యువజన, విద్యార్థి సంఘాలతో చర్చించండి**

**– సిపిఐ(ఎం) డిమాండ్**

ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు వెళతామన్న నిరుద్యోగ, విద్యార్థి, యువజన సంఘాల నాయకులను, కార్యకర్తలను రెండు రోజుల నుండి ముందస్తు అరెస్టులు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది.

గత నెల రోజుల క్రితం విడుదల చేసిన జాబ్ క్యాలండర్‌ను మార్చి అన్నీ పోస్టులతో నూతన క్యాలండర్ విడుదల చేయాలని దశల వారిగా వినతులు, నిరసనలు, ధర్నాలు, మంత్రుల ఇళ్ల ముందు నిరసనలు తెలిపారు. అయినా ఫలితం లేకపోవడంతో ఈనెల 19న ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి గారిని ఆయన ఇంటి వద్ద కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిరుద్యోగులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు నిర్ణయించారు. కానీ పోలీసులు శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు రెండు రోజుల ముందు గానే విద్యార్థి, యువజన సంఘాల నాయకుల ఇళ్లకు వెళ్లి అరెస్టులు చేశారు. విజయవాడ వెళ్లబోమని, పరీక్షలు ఉన్నాయని చెప్పినా వినకుండా విద్యార్థులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే.

అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్‌పై యువజన, విద్యార్థి, నిరుద్యోగ సంఘాలతో చర్చించి పరిష్కరించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి